క్లుప్తంగా

5న వేతనంతో కూడిన సెలవు

నెహ్రూనగర్: ఎంపీటీసీ, జెడ్పీటీసీ సాధారణ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో గుంటూరు జోన్ పరిధిలోని దుకాణాలు, వ్యాపార సంస్థలు, ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు ప్రకటించిందని కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ సీహెచ్.ఆశారాణి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జోన్ పరిధిలోని గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాల్లోని అన్ని దుకాణాలు, సంస్థల ఉద్యోగులకు ఈ సెలవు వర్తిస్తుందని ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లోని యాజమాన్యాలు ఈ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.

ఏటీఎం కార్డు మార్చి నగదు విత్‌డ్రా


కొండయ్య బాధితుడు

ఫిరంగిపురం: ఏటీఎం వద్ద నగదు చూసే క్రమంలో కార్డు మార్చి పలు ప్రాంతాల్లో నగదు డ్రాచేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఫిరంగిపురం గ్రామానికి చెందిన సీహెచ్ కొండయ్యకు లారీ ఉంది. తెనాలి నుంచి హుబ్లీ సరుకు రవాణా చేయగా వాటి తాలూకు కిరాయి నగదు వేశామంటూ అక్కడి వ్యక్తి తెలిపాడు. దీంతో గత నెల 27న సాలస బస్టాండ్ సెంటర్‌లోని ఏటీఎం వద్దకు వచ్చి తన వద్ద ఉన్న ఏటీఎం కార్డును బ్యాంకులో నుంచి వస్తున్న ఓ వ్యక్తికి ఇచ్చి నగదు పడ్డాయో లేదో చూడమని చెప్పాడు. పిన్‌కోడ్ అడగడంతో రెండుసార్లు చెప్పినా నగదు పడలేదని అతడు కార్డు ఇచ్చి వెళ్లిపోయాడు. దీంతో మరికొన్ని చోట్ల చూసినా నగదు లేదని చెబుతుండటంతో 31వ తేదీ బ్యాంకు వద్దకు వెళ్లి నగదు పడిందో లేదో చూడమని చెప్పడంతో వారు కార్డు ఎవరి పేరు మీద ఉందో చెప్పమన్నారు. తాను చెప్పిన పేరు కాకుండా చర్ల అనే పేరు ఉండటం, అప్పటికే సాతులూరు, నరసరావుపేట, గుంటూరు వంటి ప్రాంతాల్లో సుమారు రూ.71 వేలు డ్రా చేసినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. ఖంగుతున్న బాధితుడు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

హెచ్‌ఎంను దూషించిన వ్యక్తికి జైలు, జరిమానా

తెనాలిరూరల్: పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని దూషించిన వాచ్‌మన్‌కు జరిమానా, జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. వేమూరు మండలం పెరవలి హైస్కూల్‌లో పనిచేస్తున్న నైట్ వాచ్‌మన్ పి.హనుమంతరావు సెలవు అవసరమైన నేపథ్యంలో ప్రధానోపాధ్యాయురాలు డి.సరోజినిని సంప్రదించాడు. నిబంధనల ప్రకారం సెలవు విషయమై చర్చిస్తుండగా ఆగ్రహానికి గురైన హనుమంతరావు ఆమెను అసభ్యకర పదజాలంతో దూషించాడు. ఈ నేపథ్యంలో ఆమె 2024 సెప్టెంబర్ 30న వేమూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి వేమూరు ఎస్‌ఐ జి.రవికృష్ణ కేసు నమోదు చేశారు. కేసు సోమవారం విచారణకు రాగా నిందితుడిపై నేరం రుజువు కావడంతో రెండవ అదనపు జడ్జి (జూనియర్ డివిజన్) గ్రంధి శ్రీనివాస్ ఒక సంవత్సరం జైలు, రూ.10 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరపున సీనియర్ ఏపీపీ పరిశపోగు సునీల్ కుమార్ వాదించారు. కోర్టు హెడ్ కానిస్టేబుల్ రమేష్ సహకారం అందించారు.

రాజకీయ కక్షల కోసం ఓట్లు తొలగిస్తారా..!

- గుంటూరు జిల్లా కలెక్టర్ వద్ద ఆవేదన
- మీ ప్రభుత్వాలు తప్పితే ఎవ్వరూ ఉండకూడదా
- అధికారులు కుమ్మక్కై రాజ్యాంగ హక్కును లాక్కున్నారు
- మన్నవలో 379 ఓట్లు అక్రమంగా తొలగింపు


ఓట్లు పునరుద్ధరించమని కలెక్టరేట్‌కు వచ్చిన మన్నవ గ్రామస్తులు

గుంటూరు వెస్ట్: చంద్రబాబు ప్రభుత్వం రాజకీయ కక్షల కోసం పచ్చని పల్లెలను వదలడంలేదు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిస్సిగ్గుగా తొలగించి అధికారులు వేడుక చూస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధి ప్రోద్బలంతో ఓట్ల నాటకం ఆడుతున్నారు. మన్నవలో ఇటీవల వరకు 1780 ఓట్లు ఉన్నాయి. ప్రస్తుతం ఆ సంఖ్య ఒక్కసారిగా 1361 పడిపోయింది. అంటే ఒక్కసారిగా 379 ఓట్లు గల్లంతు అయ్యాయి. గత ఎన్నికల్లో మన్నవ గ్రామ పంచాయతీ ఎన్నికలలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి, టీడీపీ అభ్యర్థిపై 400 ఓట్లతో తేడాతో విజయం సాధించారు. ఈసారి మన్నవ గ్రామ సర్పంచి పదవిని ఎలాగైనా కైవసం చేసుకునేందుకు టీడీపీ పన్నాగం వేసింది. 379 ఓట్లు తొలగించారు. గ్రామ ప్రజలు కొన్ని నెలలుగా కోల్పోయిన ఓటు హక్కు కోసం చేయని ప్రయత్నాలు లేవు. చివరకు న్యాయస్థానాల ఆదేశాలతో సోమవారం గుంటూరు కలెక్టరేట్‌లో బాధితులు జిల్లా కలెక్టర్ సీఎం సాయికాంత్ వర్మను కలిసి వివరాలు అందించారు.

ఇంత దారుణమా!



అయ్యా ఇంతటి దారుణాన్ని నేను ఎప్పుడూ చూడలేదు. మన్నవలో నేను నాలుగుసార్లు సర్పంచిగా పనిచేశాను. ఎన్నికల నోటిఫికేషన్ వరకు కూడా నేనే సర్పంచిని. నా కుటుంబం 40 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉంది. మా కుటుంబం మొత్తం ఓట్లు తొలగించారు. రాజకీయాల్లో ఉండకుండా చేయాలని టీడీపీ నాయకుల కుట్రలో భాగమే. పొన్నూరు తహసీల్దార్, బీఎల్వోలు ఈ కుట్రలో భాగస్వాములు. ఒక్క గ్రామంలో దాదాపు 379 ఓట్లు తొలగించడం ఇదే ప్రథమమేమో. స్థానిక టీడీపీ నాయకుడు బండ్లమూడి చింపిరయ్య మా ఓట్లు తొలగించమని ఒకే వ్యక్తి 175 ఫాం–7లు దాఖలు చేస్తే దానిని అధికారులు అంగీకరించారు.

–బొనిగల నాగమల్లేశ్వరరావు, మన్నవ తాజా మాజీ సర్పంచి

వాళ్లిష్టమొచ్చినట్లు చేస్తున్నారు



నేను మాజీ సర్పంచినే. ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో ఉండడమే కాకుండా ఓట్లు వేస్తూ అందరికీ ఎంతో సాయంగా ఉంటాం. అటువంటిది నా ఓటుతోపాటు కుటుంబ సభ్యుల ఓట్లు తొలగించారు. గ్రామంలో అధికార పార్టీ నాయకులు, అధికారులు ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. అడిగితే ఇదిగో ఇలా వారికిష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. ఎవరైనా నవ్వుతారని కూడా ఆలోచించడం లేదు. ఓటు హక్కు పొందే వరకు ఎన్ని పోరాటాలకైనా సిద్ధమే.

– నేలటూరి శ్రీదేవి, మాజీ సర్పంచి, మన్నవ

సర్‌లో కూడా దాఖలు చేసుకున్నాం..



ఇటీవల నిర్వహించిన సర్(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో కూడా మేమంతా పాల్గొన్నా. కావాల్సిన పత్రాలన్నీ సమర్పించా. ఎప్పుడు పిలిచినా వస్తామని చెబుతున్నా. గ్రామంలోనే అందుబాటులో ఉన్నా. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా ఓటు తొలగించారు. నేను దాదాపు ప్రతి ఎన్నికలోనూ ఓటు వేశాను. న్యాయస్థానాలను కూడా ఆశ్రయించ బట్టి కలెక్టర్ వరకు వెళ్లాం. న్యాయం చేయండి.

– అన్నవరపు కృష్ణ చైతన్య, మన్నవ గ్రామస్తుడు

దళితుల వార్డుల్లో పోలింగ్ బూత్‌లు మార్చేశారు



ఎన్నికల సమయంలో ఏర్పాటు చేసే పోలింగ్ బూత్‌లలో కొన్ని దళిత కాలనీల్లోనూ ఉండేవి. వైఎస్సార్ సీపీకి ఓటు వేస్తున్నారని పోలింగ్ బూత్‌లను అక్కడి నుంచి తీసేసి ఊళ్లో ఏర్పాటు చేసుకున్నారు. చాలా నెలల నుంచి తొలగించిన ఓటు కోసం పోరాటం చేస్తున్నా. ఈ రాష్ట్రంలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడు కోవడానికి ఇన్ని పోరాటాలు చేయాలని ఇప్పుడే తెలుస్తుంది.

– గోళ్లమూడి శ్రీశాంతి, మన్నవ గ్రామస్తురాలు

కౌంటింగ్‌కు పటిష్ట పోలీస్ బందోబస్తు

- గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్
- కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలన
- విజయోత్సవ ర్యాలీలు అనుమతి లేదు
- అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి


ఏఎన్‌యూలో ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించి బయటకు వస్తున్న జిల్లా ఎస్పీ

పెదకాకాని: మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన గుంటూరు మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని, పరిసర ప్రాంతాల్లో చేపట్టిన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను సోమవారం ఎస్పీ పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రంలోకి వచ్చే కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులు, కౌంటింగ్ సిబ్బందిని నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం అనుమతించాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. కౌంటింగ్ పూర్తయిన అనంతరం అభ్యర్థులు, వారి అనుచరులు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని ఎస్పీ స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రం వెలుపల, పరిసర ప్రాంతాల్లో ప్రజలు గుంపులుగా గుమిగూడకుండా చర్యలు తీసుకోవాలని, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద కూడా అధిక సంఖ్యలో ప్రజలు గుమిగూడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ అనంతరం ఎలాంటి ఘర్షణలు, అల్లర్లు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అభ్యర్థులు, వారి అనుచరుల మధ్య వివాదాలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాలను సిద్ధంగా ఉంచాలని, అటువంటి ప్రాంతాలను గుర్తించి పోలీసు పికెట్‌లు కూడా నిర్వహించాలన్నారు. తుపాను ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున, విధులకు హాజరయ్యే ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తప్పనిసరిగా రెయిన్‌కోట్ వెంట తీసుకురావాలన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ విధులు నిర్వర్తించే సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

బీసీలతోపాటు ఎంబీసీలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కేసన

మంగళగిరి టౌన్: స్థానిక సంస్థల రిజర్వేషన్లలో బీసీలతోపాటు అత్యంత వెనుకబడిన తరగతులైన ఎంబీసీలకు కూడా తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు కోరారు. మంగళగిరి పట్టణంలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో సోమవారం 'స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లలో ఎంబీసీలకు సామాజిక న్యాయమెంత' అనే అంశంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభాలో గణనీయమైన వాటా ఉన్న ఎంబీసీలకు సామాజిక, రాజకీయ న్యాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎంబీసీలు సంచార, అర్ధ సంచార, విముక్త జాతులుగా ఉన్నారని, గంగిరెద్దుల, పూసల, బుడబుక్కల, దాసరి, వీరముష్టి తదితర కులాలు తీవ్ర ఆర్థిక, సామాజిక వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అనేక కుటుంబాలకు ఆధార్, రేషన్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు కూడా అందుబాటులో లేని పరిస్థితి ఉందన్నారు. ఎంబీసీల అభివృద్ధికి విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించాలని, నామినేటెడ్ పదవులు, కోఆప్షన్ సభ్యత్వాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. స్థానిక సంస్థల నుంచి పార్లమెంట్ వరకు అన్ని స్థాయిల్లో ఎంబీసీలకు ప్రాతినిధ్యం కల్పించేలా రాజకీయ పార్టీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతికుమార్, ఎంబీసీ కులాల రాష్ట్ర కార్యదర్శి నాగలింగం, సంఘ నాయకులు మహేష్, బాబాజీ, వెంకట శివరావు, లక్ష్మయ్య, వెంకటకృష్ణ, ప్రసాద్, ధనుంజయరావు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఊరట

- జీవో నంబర్ 7 గడువు మూడు నెలలు పొడిగింపు
- ప్లాట్ల నగదు చెల్లింపునకు ఏపీఐఐసీ ఎండీ అంగీకారం
- ఆన్‌లైన్‌లో తొలగించిన ప్లాట్ల పునరుద్ధరణకు సానుకూలత


వినతిపత్రం అందజేస్తున్న ఎస్సీ ఎస్టీ పారిశ్రామిక వేత్తలు

మంగళగిరి టౌన్: ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.7 అమలులో భాగంగా ప్లాట్లకు నగదు చెల్లింపులు చేసేందుకు మరో మూడు నెలల గడువు కల్పించనున్నారు. ఈ మేరకు ఏపీఐఐసీ మేనేజింగ్ డైరెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సానుకూలంగా స్పందించారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో తొలగించిన ప్లాట్లను తిరిగి పునరుద్ధరించేందుకు కూడా అంగీకరించారు. ఈ అంశంపై సోమవారం ఏపీ ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు అనార్ బాబు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఏపీఐఐసీ ఎండీని కలిసి వినతిపత్రం సమర్పించి చర్చించింది. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు కేటాయించిన ప్లాట్లకు నగదు చెల్లించేందుకు తగిన సమయం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రతినిధులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎండీ మరో మూడు నెలల గడువు కల్పించేందుకు అంగీకరించడంతోపాటు, ఇందుకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని కింది స్థాయి అధికారులను ఆదేశించారు. అనంతరం ఏపీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఈ.ప్రతాప్, సీజీఎం చంద్రశేఖర్, జీఎం వెంకటేశ్వరరావులను కూడా ప్రతినిధి బృందం కలిసింది. అర్హులైన పారిశ్రామికవేత్తలు తమ ప్లాట్లకు సంబంధించి గడువు పొడిగింపు కోరుతూ జోనల్ మేనేజర్లకు వ్యక్తిగతంగా లేఖలు సమర్పించాలని అధికారులు సూచించారు. సానుకూలంగా స్పందించిన ఏపీఐఐసీ ఎండీతో పాటు ఇతర అధికారులకు జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వి. భక్తవత్సలం, డాక్టర్ ఎం.నవీన్, కైలా శేషయ్య, వినోద్ పాల్గొన్నారు.

క్రేన్ కిందపడి యువకుడు మృతి

రోడ్డుపై ఆందోళన చేసిన గ్రామస్తులు



తాడికొండ: రాయపూడి సీడ్ యాక్సిస్ రోడ్డుపై ఆదివారం రాత్రి హైడ్రాలిక్ క్రేన్ కింద పడి దొండపాడు గ్రామానికి చెందిన కొండముది ఆనందరావు(35) మృతి చెందాడు. రాయపూడి నుంచి మందడం వైపు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఎదురుగా వస్తున్న హైడ్రాలిక్ క్రేన్ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి ఘటనా స్థలంలోనే దుర్మరణం పాలయ్యాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. పోలీసులు వచ్చి కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

కేఎల్ వర్సిటీలో కార్పొరేట్ విద్యాసంస్థల భేటీ


అనుసంధాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు, వర్సిటీ ప్రతినిధులు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) సంయుక్తంగా కార్పొరేట్ – ఇనిస్టిట్యూషన్ అనుసంధాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించాయి. పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య భాగస్వామ్యాలు, సంయుక్త పరిశోధనలు, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, నూతన ఉత్పత్తుల అభివృద్ధి, విద్యార్థులకు పరిశ్రమల ఆధారిత ప్రాజెక్టులు అందించడం వంటి అంశాలపై చర్చించారు. ఈ బృందంలో డీప్‌ల్యూర్ వ్యవస్థాపకులు, సీఈఓ హర్షవర్ధన్, స్పేస్ఇన్ఫ్ టెక్నాలజీస్ వ్యవస్థాపకురాలు డాక్టర్ శ్రీదేవి తాళ్లూరి, ఎక్స్‌పాట్రానిక్స్ సిస్టమ్స్ సహ వ్యవస్థాపకులు వంశీ చరణ్ రాపోలు, గ్రోవ్యూ సహ వ్యవస్థాపకులు రఘు వేగిరాజు, ఐటీ ఆధారిత రైడర్ సేఫ్టీ మానిటరింగ్ సిస్టమ్ వ్యవస్థాపకులు గౌతమ్, రెట్రోనర్జీస్ వ్యవస్థాపకులు దీపేష్ కుమార్ పాల్గొన్నారు. వర్సిటీ వీసీ డాక్టర్ పార్థసారథివర్మ మాట్లాడుతూ పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య పరస్పర సహకారాన్ని బలోపేతం చేసి, నూతన ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధి, స్టార్టప్‌లను ప్రోత్సహించే లక్ష్యంతో కేఎల్ యూనివర్సిటీ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించిందని తెలిపారు. కార్యక్రమంలో కేఎల్ యూనివర్సిటీ అదనపు డీన్ హరికిరణ్, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.పవన్ కుమార్, ఆవిష్కరణలు, ఇంక్యుబేషన్, పారిశ్రామికవేత్తల అభివృద్ధి కేంద్రం సీనియర్ డైరెక్టర్ డాక్టర్ వి.రాజేష్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.సలీమ్ అక్రమ్, ఆర్టీఐహెచ్ ప్రతినిధి డాక్టర్ కె.వి.జి.నాయుడు, ఫ్యాబ్ ల్యాబ్ డైరెక్టర్ డాక్టర్ గౌరవ్ కపూర్, అటల్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ సెంటర్ సీఈఓ వి.రమాకాంత్, గణేష్ రాయల పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ల పరిధిలో ప్రత్యేక బృందం ఏర్పాటు

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



నగరంపాలెం: మురసు తుపాను దృష్ట్యా సహాయక చర్యల కోసం ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ చెప్పారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్లు (సీఐలు), డీఎస్పీలతో సోమవారం సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తుపాను ప్రభావం మంగళవారం సాయంత్రం వరకు కొనసాగే అవకాశం ఉందన్నారు. గంటకు యాభై నుంచి అరవై కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని చెప్పారు. పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జేసీబీలు, ఇతర సహాయక సామగ్రిని ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. పోలీస్ కంట్రోల్ రూమ్ నుంచి వచ్చే ఆదేశాలను పాటించాలని అన్నారు. వాగులు, వంకలు, బ్రిడ్జిల వద్ద నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉందని, ప్రమాదకర ప్రాంతాలను ముందుగా గుర్తించాలని చెప్పారు. ప్రజలు ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లనీవ్వద్దని, నీటి ప్రవాహంలో చిక్కుకోకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వాహనాలు, లారీలను సురక్షిత ప్రాంతాల్లో తాత్కాలికంగా నిలుపుదల చేయాలని అన్నారు.

ప్రతి పదిహేను కిలోమీటర్లకు వాహనాల నిలుపుదల ప్రాంతాలు అనువుగా ఉండేలా చర్యలు చేపట్టాల న్నారు. ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సురక్షితంగా ఉండాల్సిన విధానాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. తుపాను సహాయక కేంద్రాల్లోని ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. తుపాను ప్రభావం ఎక్కువగా ఉండే గ్రామాలపై ప్రత్యేక దృష్టిసారించాలని అన్నారు. ప్రతి మూడు లేదా నాలుగు గ్రామాలకు ఒక కానిస్టేబుల్‌ను నియమించాలని పేర్కొన్నారు. ప్రజా, ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడమే లక్ష్యంగా ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది విధులు నిర్వర్తించాలని అన్నారు.

హత్యాయత్నం కేసులో ముగ్గురికి జైలు, జరిమానా

తెనాలిరూరల్: హత్యాయత్నం కేసులో ముగ్గురు నిందితులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గతంలో పాండురంగపేటలో నివసించే మత్తే ప్రశాంత్‌ను కుటుంబ కలహాల నేపథ్యంలో వేల్పూరు వెంకటేశ్వరరావు, గండికోట సాంబశివరావు అలియాస్ సాంబ కత్తులతో పొడిచి హతమార్చారు. దీనిపై మృతుడు ప్రశాంత్ స్నేహితులు అశోక శ్రీకాంత్, రావూరి మనోహర్, కొండూరి నాగరాజు కక్ష పెంచుకున్నారు. మిత్రుడిని హతమార్చిన వారిపై కసి తీర్చుకునేందుకు అవకాశం కోసం వేచి ఉన్నారు. కోడితాడిపర్రులో నివాసం ఉండే సాంబశివరావు 2023 సెప్టెంబర్ 18న తన సోదరులు వెంకట సుబ్బారావు, గోపీనాథ్‌తో కలిసి చెంచుపేటలోని బార్ అండ్ రెస్టారెంట్‌కు వెళ్లారు. అదే అదనుగా భావించిన అశోక శ్రీకాంత్, రావూరి మనోహర్, కొండూరు నాగరాజు బార్ లోపలికి వెళ్లగా వారిని చూసి సాంబశివరావు పారిపోయేందుకు ప్రయత్నించాడు. అతన్ని అడ్డుకున్న నిందితులు ఇనుప రాడ్డు, బీరు సీసాలతో విచక్షణారహితంగా దాడి చేసి సాంబశివరావును హతమార్చేందుకు ప్రయత్నించారు. పక్కనే ఉన్న వెంకట సుబ్బారావు, గోపీనాథ్ అడ్డుకోవడంతో దుండగులు పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు అప్పటి త్రీ టౌన్ ఎస్‌ఐ ఎం.విజయ్‌కుమార్ కేసు నమోదు చేశారు. కేసు సోమవారం విచారణకు రాగా నిందితులపై నేరం రుజువు కావడంతో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ షేక్ అబ్దుల్ షరీఫ్ నిందితులకు మూడేళ్ల జైలు శిక్ష, రూ.2 వేల చొప్పున జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా నెల రోజులు జైలు శిక్ష అనుభవించాలని తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ ఎం.సాంబశివరావు వాదించారు.

కృష్ణా పశ్చిమ డెల్టాకు సాగునీటి విడుదల నిలిపివేత

దుగ్గిరాల: కృష్ణా పశ్చిమ డెల్టాకు సాగునీటి విడుదల నిలిపివేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. మురసు తుపాను నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పంటలు ముంపునకు గురికాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా సాగునీటి సరఫరాను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫిస మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ-520008, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 83328 35007

Appendix – IV – A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ (9)1 లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: **శ్రీ అడపాల వి శివ రామకృష్ణ, తండ్రి:** వెంకటప్పయ్య, ఫ్లాట్ నెం.301, ఎ బ్లాక్, Avalon Blossoms County, ఎబిసి వాటర్ వ్యూ, గోరంట్ల, గుంటూరు-522034. **వేరొక చిరునామా:** డోర్ నెం.2-35/1, మెయిన్ రోడ్, కాకాని, గుంటూరు-522601, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌వారు **డిమాండ్ నోటీసు తేది. 21-05-2025** ప్రకారం **తేది 21-05-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ. 37,72,016/- (అక్షరాల ముప్పై ఏడు లక్షల డెబ్బై రెండు వేల పదహారు రూపాయలు మాత్రమే) + తేది. 22-05-2025** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తులు **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రికోర్స్ లేకుండా"** పద్ధతిపై **తేది: 25-11-2026న** విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) ఇందుమూలముగా సూచించటమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు కొత్త మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన **గోరంట్ల గ్రామం తాలూకు డి.నెం. 88/2రు** య. 0-68 సెంట్లు మింజుమలె య. 0-35 సెంట్ల మింజుమలె చ.గ. 558 లున్నూ, డి.నెం. 91 రు. య. 1-78 సెంట్లు పూరా చ.గ. 8615-2లున్నూ వెరశి రెండు నెంబర్లు ఏకఖండముగాయున్న ప్రస్తుత కొలతలననుసరించి చ.గ. 9085లు స్థలమునకు హద్దులు. **తూర్పు :** డి.నెం. 90/1రులో యర్రంశెట్టి శారద గారి స్థలము హద్దు, **దక్షిణం:** డి.నెం. 89రులోని స్థలము హద్దు, **ఆ.తూర్పు :** డి.నెం. 89రులోని స్థలము హద్దు, **ఆ.దక్షిణం:** అ. 40లు వెడల్పుగల రోడ్డు హద్దు, **పడమర:** మెస్సర్స్ శివా కన్‌స్ట్రక్షన్స్ వారి ఆస్థి హద్దు, **ఉత్తరం:** మొగిలి వెంకటరత్నం వగైరాల స్థలము హద్దు. **ఈ.తూర్పు :** డి.నెం. 90/1రులో పోరుమళ్ల పద్మావతిగారి స్థలము హద్దు, **ఈ.ఉత్తరం :** డి.నెం. 90/1రులో పోరుమళ్ళ పద్మావతి గారి స్థలము హద్దు.

ఈ హద్దుల మధ్య గల చ.గ. 9085లు లేక చ.మీ. 7596-24 ర్లు స్థలములో 168 జి.ఓ. ప్రకారం ప్రజోపయోగార్థము లోకల్ బాడీ గుంటూరు నగర పాలక సంస్థకు చెందిజేయవలసిన చ.గ. 909లు స్థలము పోను మిగిలిన చ.గ. 8176లు లేక చ.మీ. 6836-19ర్లు స్థలములో అనిర్దిష్టపు, అవిభాజ్యపు చ.గ. **365.308లు** స్థలములో అవిభాజ్యపు, అనిర్దిష్టపు చ.గ. **52-959లు** స్థలము.. అందలి

షెడ్యూల్-బి: పై తెలిపిన ఎ-షెడ్యూలు దాఖలా పూర్తి విస్తీర్ణములో నిర్మించబడియున్న **"AVALON BLOSSOMS COUNTY"** అపార్టుమెంటు కాంప్లెక్స్, ఎ-బ్లాక్ నందలి సెకండ్ ఫ్లోర్‌లోని (డబుల్ బెడ్‌రూమ్) చ.అ. 1225లు (కామన్ ఏరియాతో మరియు కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి) గల **ఫ్లాటు నెం.ఎ-301రు** గల ఫ్లాటుకు హద్దులు: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

ఈ హద్దుల మధ్య చ.అ. 1225లు (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి) గల ఎ-బ్లాక్ నందలి సెకండ్ ఫ్లోర్‌లోని ఫ్లాటు నెం. ఎ-301రు ఫ్లాటు, యీ ఫ్లాటుకు సంబంధించిన కరెంటు మీటరు డిపాజిట్టు మరియు అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాటుదారులందరు కామన్‌గా వాడుకొనే మున్సిపల్ వాటరు మరియు బోర్‌వెల్‌వాటరు, ఎలక్ట్రికల్ జనరేటర్, హక్కులున్నూ, యీ ఫ్లాటుకు సంబంధించిన సెల్లార్ పోర్షన్‌లో కార్క్ పార్కింగ్‌తో యీ ఫ్లాటుకు సంబంధించిన లిఫ్ట్ సౌకర్యపు హక్కులు, ఈజిమెంట్ హక్కులతో సహా.

Coordinates: 16.339738, 80.444429, Baanknet Property ID: SBIN64267ADAPALA

ఇ-వేలం తేదీ : 25-11-2026, సమయం : ఉ॥ 11.00 నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం: 03-11-2026 నుండి 24-11-2026 వరకు ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

రిజర్వ్ ధర: రూ. 42,50,000/-	ధరావత్తు : రూ. 4,25,000/-	బిడ్ పెంపుదల : రూ. 10,000/-

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్: **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices** లో ఏర్పాటు చేసిన లింకుసు రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్: **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com &** టోల్ ఫ్రీ ఫోన్ నెం. : 91-8291220220, **Mail ID : support.baanknet@psballiance.com** ను సంప్రదించండి.
2) **ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.**
3) వేలం **ఆన్‌లైన్‌లో మాత్రమే https://www.baanknet.com వెబ్ పోర్టల్ ద్వారా నిర్వహించబడుతుంది. బిడ్డర్ ఇ-వేలం తేదీకి ముందే బిడ్డర్ రిజిస్ట్రేషన్ చేయాలి, ఎందుకంటే ఈ ప్రక్రియకు కనీసం 2 నుండి 3 పనిదినాలు పడుతుంది.**

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. **(Pre-Bid EMD)** జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 30-10-2026, ప్రదేశం : విజయవాడ | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి క్లాసిఫైడ్స్

Services

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071 [G-58]

■ బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. ✆ 83338 33368 [B-374]

Wanted

■ అమరావతి సచివాలయం దగ్గర కంపెనీలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు వెంటనే కావలెను. మంచిజీతం. Q:10th, 50సం॥ లోపు.సంప్ర॥ 7337420359,9912341209 [G-802788]

■ సరిపూడి సుజుకిలో ఉద్యోగ అవకాశాలు: క్రింది పోస్టుల కోసం అభ్యర్థులు కావలెను. సర్వీస్ మేనేజర్, అకౌంటెంట్, క్యాషియర్, సర్వీస్ అడ్వైజర్, రిసెప్షనిస్ట్, CRE, TR ఆపరేటర్లు, స్పేర్స్ హెల్పర్స్, ఫ్రెషర్స్ & అనుభవం ఉన్నవారు ఇద్దరు దరఖాస్తు చేసుకోవచ్చు. LOC : గుంటూరు-7799960199, 149 [G-407]

■ వృద్ధులను, పేషెంట్లను, చిన్నపిల్లలను చూసుకొనుటకు హోమ్‌కేర్ అటెండర్ స్త్రీ/ పురుషులు (వర్కర్స్) కావలెను. మంచిజీతం. సంప్ర: సాయి హోమ్‌కేర్ సర్వీసెస్. 9885656657, 9885656652 [G-802787]

■ Wanted Math's and Computer teachers at Piduguralla School. Send Resume to Whatsapp No: 9441915715, 6302585218 [G-820055]

■ మా ఆఫీస్ నందు వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. అ:10th, జీతం : 9K + ఇన్సెంటివ్స్. T: 8:30AM - 2:30 PM. సంప్ర॥ ✆80969 72384 [G-803032]

■ ప్రముఖ Axis Max Life Insurance నందు పనిచేయుటకు Rtd, గృహిణులు, వ్యాపార వ్యక్తులు, VRS, P/T,F/T వెంటనే కావలెను. సంప్ర॥ ✆ 95159 80476 [G-803026]

■ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో టీమ్ రిక్రూట్ చేయుటకు మేనేజర్స్ కావలెను. ఆన్‌రోల్ జాబ్ 30k + ఇన్సెంటివ్ వర్క్ ఫ్రమ్ హోమ్ సంప్ర॥ 9949839400, 9032592584 [G-637]

■ ప్రముఖ బ్యాంకింగ్ రికవరీ ఏజెన్సీ గుంటూరులో చేయుటకు Experienced Collection Field Executives కావలెను (Sal 15K-22K) +Inc. ✆ 82475 64550 [B-803488]

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్
రూ. 475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ॥100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167663
7075167541

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.